అంబేద్కర్‌కు ఘన నివాళి

జిల్లాకేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, నివాళులర్పిస్తున్న జాగృతి నాయకులు

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లావ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, అంబేద్కర్ యువజన, దళిత, వివిధ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ స్వయంకృషితో ఉన్నత చదువులు చదివి, దేశానికి అందించిన సేవలను వక్తలు కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

జిల్లాకేంద్రంలోని పూలాంగ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, భారత జాగృతి నాయకులు, తెలంగాణ మున్నూరుకాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యువజన విభాగం నాయకుడు అభిలాష్‌రెడ్డి, నాయకులు, నగరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్యులు, నగరంలోని ఆర్టీసీ కార్యాలయంలో ఆర్ఎం జ్యోత్స్న, డిప్యూటీ ఆర్ఎం మధుసూదన్ అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. బాలసదన్‌లో దళిత ఉద్యోగ సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ రిషికేశ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. టీయూలో అంబేద్కర్ ఆలోచనలో సామాజిక న్యాయం – విద్య, యువత సాధికారత అంశంపై ఎస్సీ సెల్ డైరెక్టర్ డాక్టర్ వాణి నేతృత్వంలో వర్క్‌షాప్ నిర్వహించారు. కీలకపోప న్యాసకర్తగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ఆచార్య లింబాద్రి హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి వీసీ యాదగిరిరావుతో కలిసి నివాళులర్పించారు. టీయూలోని పీడీఎస్‌యూ, ఏబీవీపీ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కోటగిరిలో వివిధ పార్టీల నాయకులు, వర్ని మండలంలోని శ్రీనగర్‌లో ఎస్సై మహేశ్, ధర్పల్లి మండలకేంద్రంలో మాజీ ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, జక్రాన్‌పల్లిలో, రూరల్ మండలంలోని మల్లారంలో, రుద్రూర్ మండలంలోని చిక్కల్‌పల్లిలో దళిత సంఘం నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జవాజీ రమేశ్, ఇందల్వాయి ఆర్టీసీ బస్టాండ్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలువేరి దాసు, నాయకులు, డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్ కమాండెంట్ సత్యనారాయణ, సిరికొండ మండలం గడ్కోల్‌లో టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ పిట్ల సరిత, గిరిరాజ్ కళాశాలలోని ఓపెన్ యూనివర్సిటీ ప్రాంతీయ సమన్వయ కేంద్రంలో ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. జిల్లాకేంద్రంలోని నాగారంలో అంబేద్కర్ విగ్రహాన్ని మాల సంఘం నాయకులు, పలు డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి ఆవిష్కరించారు. ఆర్మూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజేశ్వర్‌రెడ్డి, పార్టీ నాయకులు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి వేర్వేరుగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మోర్తాడ్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, మాక్లూర్, నందిపేట్ మండలాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మోర్తాడ్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కమ్మర్‌పల్లిలో మాదిగసంఘంలో అంబేద్కర్‌కు ఘననివాళులు అర్పించారు. ఏర్గట్ల మండలంలోని తొర్తి గ్రామంలో పీపుల్ వారియర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు ఈర్లల సృజన్ వంద రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేశారు. బోధన్‌లో అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీమ్‌గల్‌లో దళిత ఐక్య సంఘటన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అన్నదానం చేశారు. బడాభీమ్‌గల్‌లో ఎస్సై మహేశ్ పోలీసు సిబ్బందితో కలిసి రక్తదానం చేశారు. నవీపేటలో జన వికాస సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు తెడ్డు పోశెట్టి ఆధ్వర్యంలోజయంతి నిర్వహించారు. దర్యాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జన్నేపల్లిలో మాజీ ఉప సర్పంచ్ గౌరు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మాంతిరావు పాల్గొన్నారు. రెంజల్ మండలం బోర్గాంలో హింద్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో యూత్‌కు చెందిన కార్తీక్, మసూద్, సల్మాన్, సాయిలు, కిరణ్ తోపాటు 15 మంది సభ్యులు రక్తదానం చేశారు. నందిపేట్ మండలం వెల్మల్‌లో జయంతి ఉత్సవాల్లో ఎస్సై చిరంజీవి పాల్గొన్నారు. అంబేద్కర్ సంఘంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పండ్లు అందజేశారు.

ఆర్మూర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజేశ్వర్ రెడ్డి

ఏర్గట్లలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏర్పాట్లు చేయలేదని ఆగ్రహం

బోధన్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అధికారులు ఏర్పాట్లు చేయించలేకపోయారని బోధన్ మున్సిపల్ మాజీ చైర్మన్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారికంగా నిర్వహించాల్సిన ఈ కార్యక్రమానికి అధికారులు పూలమాలలు కూడా అందించలేకపోయారని, టెంట్లు వేయించలేదని అన్నారు. కలెక్టర్ ఆదేశించినా ఏర్పాట్లు చేయించకపోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీస్ కమిషనరేట్‌లో నివాళులర్పిస్తున్న సీపీ సాయిచైతన్య, అధికారులు, సిబ్బంది

టీయూలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ లింబాద్రి, టీయూ వీసీ యాదగిరిరావు..

జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ యువజన విభాగం నాయకులు ..

బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

బడా భీమ్‌గల్‌లో రక్తదానం చేస్తున్న ఎస్సై మహేశ్

మాక్లూర్ మండలం మాదాపూర్‌లో ..

బీఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

కోటగిరిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కోటగిరి/ వర్ని, ఏప్రిల్ 14: బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభలో భాగంగా బాన్సువాడలోని భారతీగార్డెన్‌లో నేడు (మంగళవారం) నిర్వహించనున్న సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. కోటగిరిలో వారు సోమవారం విలేకరులతో మాట్లాడారు. సన్నాహక సమావేశానికి ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హాజరవుతారని తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు మోరే కిషన్, ఎత్తొండ మాజీ ఎంపీటీసీ ఫారూఖ్, సమీర్, అజీమ్ పాల్గొన్నారు. వర్ని మండల కేంద్రంలో బీఆర్ఎస్వీ జిల్లా కో–ఆర్డినేటర్ ఎజాస్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. సన్నాహక సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఫారెస్ట్ అధికారులకు జింక పిల్ల అప్పగింత

ఫారెస్ట్ అధికారులకు జింక పిల్లను అందజేస్తున్న గ్రామస్తులు

పొతంగల్, ఏప్రిల్ 14 : అటవీ ప్రాంతం నుంచి పొలాల్లోకి వచ్చిన 10 రోజుల వయస్సు ఉన్న జింక పిల్లలను రైతులు అటవీ శాఖ అధికారులకు సోమవారం అప్పగించారు. మండలంలోని కల్లూర్ గ్రామ రైతులు వ్యవసాయ పనులు చేస్తుండగా పొలంలోకి వచ్చిన జింక పిల్లను గమనించారు. వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి, అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ సెక్షన్ అధికారి సురేశ్‌కు అప్పగించారు.

అట్రాసిటీ కేసు నమోదు

సిరికొండ, ఏప్రిల్ 14 : మండలంలోని పోత్నూర్ గ్రామానికి చెందిన కొప్పెర లింబన్నపై సోమవారం అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాము తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 11న పోత్నూర్ గ్రామంలోని ఎస్సీ కులానికి చెందిన బొమ్మ రాజలింగానికి, కొప్పెర లింబన్నకు డబ్బుల విషయంలో గొడవ జరిగింది. కొప్పెర లింబన్న కులం పేరుతో దూషించి, మట్టి పెల్లతో కొట్టడంతో రాజలింగం కుడిచెవికి తీవ్ర గాయమైంది. రాజలింగం ఫిర్యాదు మేరకు కొప్పెర లింబన్నపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రెండు గ్యాంగుల మధ్య గొడవ

- ఇరువర్గాల ఫిర్యాదుతో కేసులు నమోదు

వినాయక్‌నగర్, ఏప్రిల్ 14 : జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి రెండు గ్యాంగుల మధ్య జరిగిన చిన్నపాటి గొడవ పరస్పరం దాడులకు దారి తీసింది. రెండో టౌన్ ఎస్సై యాసిర్ అరాఫత్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని అహ్మద్ పుర కాలనీలో ఆదివారం రాత్రి రోడ్డు పక్కన మాట్లాడుకుంటూ కూర్చున్న రెండు గ్రూపుల మధ్య మాటామాట పెరిగి పరస్పరం కర్రలతో దాడులు చేసుకున్నారు. ఈ దాడులో ఇద్దరు యువకులకు గాయాలు కాగా.. స్థానికులు వారిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. రెండు వర్గాల వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలువురిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రాత్రి సమయాల్లో గ్యాంగులుగా తిరిగితే సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

నేడు బాల్కొండ ఎమ్మెల్యే పర్యటన

మోర్తాడ్, ఏప్రిల్ 14: బాల్కొండ నియోజకవర్గంలో మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మంగళవారం పర్యటించనున్నారు. ఉదయం 10.30 గంటలకు ముప్కాల్ మండలం వేంపల్లిలో మల్లన్న జాతర సందర్భంగా మల్లన్న స్వామిని దర్శించుకుంటారు. ఉదయం 11.30 గంటలకు కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో గంగమ్మ జాతర సందర్భంగా చండీయాగంలో పాల్గొని గంగమ్మని దర్శించుకుంటారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

భీమ్‌గల్, ఏప్రిల్14: పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న ప్రతి వాణిజ్య, వ్యాపార కేంద్రం బయట తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి అన్నారు. సోమవారం సర్వసమాజ్ కమిటీ హాలులో సిమెంట్, ఎలక్రికల్, ఐరన్ మర్చంట్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో పోలీసు డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేసిన కెమెరాలు దాదాపు పనిచేయడంలేదని, వాటి నిర్వహన కూడా భారంగా మారిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బార్ల మోహన్, క్యాషియర్ కాపు కుమ్మరి హరీశ్, సలహా కమిటీ సభ్యులు తోపారం సురేంధర్, సాధాకర్ పాల్గొన్నారు.

ఇద్దరు యువతుల అదృశ్యం

నవీపేట, ఏప్రిల్ 14: ఆభంగపట్నం గ్రామానికి చెందిన ఇద్దరు యువతులు అదృశ్యమైపట్లు ఎస్సై వినయ్ సోమవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని ఆభంగపట్నం గ్రామానికి చెందిన బుజ్జమ్మ కూతురు అంకుశ(16), బుజ్జమ్మ చిన్నమ్మ కోడలు సవిత(15) ఈ నెల 10న రోజు వారి మాదిరిగా పాత సామగ్రి, డబ్బాలు, ఏరుకునేందుకు ఇంటి నుంచి బయల్దేరాలు. బుజ్జమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఒకరిపై హత్యకేసు నమోదు

మృతుడు చిన్న గంగాధర్ (ఫైల్)

మాక్లూర్, ఏప్రిల్ 14: మండలంలోని చిక్లీ గ్రామానికి చెందిన కర్రం నవీన్‌పై హత్య కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. ఆదివారం చిక్లీ గ్రామానికి చెందిన ర్యాపాని చిన్నగంగాధర్(48)ను కర్రం నవీన్ తన సొంత ట్రాక్టర్‌తో ఉద్దేశ పూర్వకంగా ఢీకొట్టాడు. ర్యాపాని చిన్నగంగాధర్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో జిల్లా కేంద్ర దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు ర్యాపాని శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. భూ తగాదాలో భాగంగా పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని ఉద్దేశ పూర్వకంగా ట్రాక్టర్‌తో ఢీకొట్టగా హత్యయత్నం కేసు నమోదు చేశామని, బాధితుడు చనిపోవటంతో సుధాకర్‌పై హత్యకేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

300 క్వార్టర్స్‌కు చెందిన పలువురికి అస్వస్థత

- డంపింగ్ యార్డు నుంచి వచ్చిన పొగ, దుర్వాసనే కారణం
- చెత్తవాహనాలను అడ్డుకున్న కాలనీవాసులు
- అర్ధరాత్రి ఒంటిగంట వరకు రోడ్డుపై నిరసన

కాలనీవాసులు అడ్డుకోవడంతో పార్కింగ్ వద్ద చెత్త వాహనాలు

చికిత్స పొందుతున్న మహిళను పరామర్శిస్తున్న సీపీఎం నాయకురాలు

కంఠేశ్వర్, ఏప్రిల్ 14 : డంపింగ్ యార్డు నుంచి వచ్చే దుర్వాసనతోపాటు పొగతో అనారోగ్యం పాలవుతున్నామంటూ జిల్లా కేంద్రంలోని నాగారం 300 క్వార్టర్స్ ప్రాంతవాసులు ఆదివారం రాత్రి ఆందోళన చేపట్టారు. కార్పొరేషన్ అధికారుల తీరుపై సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో అర్ధరాత్రి ఒంటి గంట వరకు నిరసన తెలిపారు. చెత్తవాహనాలను అనుమతించకపోవడంతో సోమవారం ఉదయం ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. అదే చెత్తను తీసుకుని తిరిగి పార్కింగ్ యార్డుకు చేరుకున్నాయి. కొన్నిరోజులుగా నాగారం 300 క్వార్టర్స్ ప్రాంతవాసులు డంపింగ్ యార్డు నుంచి వస్తున్న దుర్వాసనతోపాటు పొగతో అస్వస్థతకు గురవుతున్నామంటూ వాహనాలను అడ్డుకొని ఆందోళనలు చేస్తున్నారు. స్పందించిన అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఆదివారం రాత్రి డంపింగ్ యార్డు నుంచి దుర్వాసనతోపాటు పొగ వెలువడడంతో 300 క్వార్టర్స్‌కు చెందిన సుమారు 15 మంది అస్వస్థతకు గురై దవాఖానలో చేరారు. దీంతో ఆగ్రహించిన కాలనీవాసులు రాత్రివేళ రోడ్డుపైకి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. వారికి సీపీఎం జిల్లా కార్యదర్శి సుజాత మద్దతు తెలిపి అర్ధరాత్రి ఒంటిగంట వరకు ఆందోళన చేపట్టారు. సమస్యను పరిష్కరించాలని, లేకుంటే నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. డంపింగ్ యార్డుకు వెళ్లకుండా చెత్తవాహనాలను కాలనీవాసులు అడ్డుకోవడంతో సోమవారం ఉదయం ఖాళీ చేయడానికి వెళ్లిన వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అదే చెత్తను తీసుకుని తిరిగి పార్కింగ్ యార్డుకు చేరుకున్నాయి. ఇప్పటికే పలు డివిజన్లలో రోజు తప్పించి రోజు చెత్త సేకరిస్తుండగా, దీనికితోడు డంపింగ్ యార్డుకు చెత్త వాహనాలు అనుమతించకపోవడంతో అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

భీమ్‌గల్ మండలంలో సోమవారం పలు వివాహాలకు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి హాజరయ్యారు. బడాభీమ్‌గల్, భీమ్‌గల్ గ్రామాల్లో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. – భీమ్‌గల్, ఏప్రిల్14

చిన్నారులకు అన్నప్రాసన

మోర్తాడ్/ఏర్గట్ల, ఏప్రిల్ 14: కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణపక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీవో స్వర్ణలత మాట్లాడుతూ కిశోరబాలికలు, గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారంపై వివరించారు. అనంతరం గర్భిణులకు సీమంతం, వెల్‌బేబీషో నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గంగహంస, ఏఎన్ఎం అరుణ, రూప, అంగన్‌వాడీ టీచర్ మంజుల పాల్గొన్నారు. ఏర్గట్ల మండలంలోని దోంచందలో భీమ్‌గల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏసీడీపీవో జ్ఞానేశ్వరి హాజరై రక్త హీనత నివారణ, వంద గోల్డెన్ డేస్, మిల్లెట్ ధాన్యాల ప్రాముఖ్యత, అంగన్ వాడీ సేవలను గర్భిణులకు వివరించారు. అనంతరం వెల్‌బేబి షో నిర్వహించారు. కార్యక్రమంలో ఏర్గట్ల పర్యవేక్షకురాలు సరస్వతి, అంగన్‌వాడీ టీచర్లు అమృత లక్ష్మీ, సమత, పద్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రిక్వెస్ట్ బస్‌స్టాప్ ప్రారంభం

మోర్తాడ్, ఏప్రిల్ 14: కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి కేసీఆర్ కాలనీ దూరంగా ఉండడంతో కాలనీ సమీపంలో రిక్వెస్ట్ బస్‌స్టాప్‌ను సోమవారం ఎస్సై అనిల్‌రెడ్డి ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ... కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆర్డినరీ బస్సులను ఆర్టీసీ వారు ఆపాలని అన్నారు.

సుద్దపల్లి ఆశ్రమ పాఠశాల తనిఖీ

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సీపీ సాయి చైతన్య

డిచ్‌పల్లి, ఏప్రిల్ 14 : మండలంలోని సుద్దపల్లిలో ఉన్న ఆశ్రమ పాఠశాలను జిల్లా పోలీసు కమిషనర్ సాయిచైతన్య సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు భోజనం వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కంప్యూటర్ గది, లైబ్రరీ, కిచెన్ సెక్షన్లలోని వసతులను పరిశీలించారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. సీపీ వెంట డిచ్‌పల్లి సీఐ మల్లేశ్, ఎస్సై ఎండీ షరీఫ్, సిబ్బంది ఉన్నారు.

ఆరో టౌన్ పోలీస్‌స్టేషన్ తనిఖీ

వినాయక్‌నగర్, మార్చి 27 : నగరంలోని ఆరోటౌన్ పోలీస్‌స్టేషన్‌ను సీపీ సాయి చైతన్య సోమవారం సాయంత్రం తనిఖీ చేశారు. సిబ్బంది పని తీరు, రికార్డులు, వాహనాల పార్కింగ్ ఏరియాను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలు, రౌడీషీటర్ల కార్యకలాపాలపై నిఘా పెట్టి ఉంచాలని సిబ్బందికి సూచించారు. సీపీ వెంట సౌత్ సీఐ సురేశ్‌కుమార్, ఎస్సై వెంకట్రావు ఉన్నారు.

స్థలాలు కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ధర్పల్లి, ఏప్రిల్ 14 : మండలకేంద్రంలోని పలువురు పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాలను కొందరు కబ్జా చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి బాలయ్య కోరారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇచ్చినా ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇంటి నిర్మాణం చేసుకోలేకపోయారన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల కింద ఇండ్ల నిర్మాణం చేసుకుంటామని ప్లాటు వద్దకు వెళ్తే, కబ్జాదారులు దాడులకు పాల్పడుతూ బెదిరిస్తున్నారన్నారు. సర్వే చేయించి ప్లాట్లు అందజేయాలని తహసీల్దార్‌కు విన్నవించామని తెలిపారు. సమావేశంలో మోహన్, నవీన్, రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

నివాళులర్పిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది

వినాయక్‌నగర్/శక్కర్‌నగర్/ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్ 14 : తెలంగాణ రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ – నిజామాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించారు. ఫైర్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో విధి నిర్వహణలో అమరులైన సిబ్బందికి పూలమాలలు వేసి, ఫ్లాగ్ (జెండా)ను సగం వరకు ఎగురవేసి వందన సమర్పణ చేశారు. 1944 ఏప్రిల్ 14న ముంబైలోని విక్టోరియా డాక్ యార్డ్‌లో మరణించిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది ఆత్మలకు శాంతి కలగాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. వారిని స్మరిస్తూ ఏప్రిల్ 14 నుంచి వారోత్సవాలు నిర్వహిస్తున్నారని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్‌రావు తెలిపారు.

బోధన్ పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయం ఆవరణలో అగ్నిప్రమాద సంఘటనల్లో విధుల్లో అసువులు బాసిన అగ్నిమాపకశాఖ సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అగ్నిమాపక శాఖ ఇన్‌చార్జి అధికారి శ్రీనివాస్ మాట్లాడారు. వారం రోజుల పాటు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బస్టాండ్, రైల్వే స్టేషన్, అపార్ట్‌మెంట్లు, రైస్‌మిల్లులు, పెట్రోల్ బంకుల్లో అగ్నిప్రమాదాలు జరిగితే చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో డీవోపీలు వారీష్ అహ్మద్, ఎస్.రాహుల్, సిబ్బంది పాల్గొన్నారు. ఆర్మూర్‌లోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అమరులకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పోస్టర్లను ఆవిష్కరించారు. అగ్నిమాపక అధికారి మధుసూదన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నిజామాబాద్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ సోమవారం ప్రమాణ స్వీకారం చేసింది. అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సాయారెడ్డి, మాణిక్‌రాజ్‌తో హడక్ కమిటీ సభ్యులు ఆకుల రమేశ్, నరసింహారెడ్డి, బాస రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి జె.వెంకటేశ్వర్ ప్రమాణ స్వీకారం చేయించారు. వీరితో పాటు మహిళా ప్రతినిధి జె.రమాదేవి, కోశాధికారిగా నారాయణ దాస్ ప్రమాణ సీకారం చేశారు. – వినాయక్‌నగర్, ఏప్రిల్ 14

సంక్షిప్తంగా..

- **మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన రద్దు** - ఖిలీల్‌వాడి, ఏప్రిల్ 14 : నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన అనివార్య కారణాలతో రద్దయినట్లు అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సమీక్షా సమావేశాలు, అభివృద్ధి పనుల శంకుస్థాపనల్లో మంత్రి నేడు పాల్గొనాల్సి ఉండగా.. పర్యటన రద్దయినట్లు పేర్కొన్నారు.
- **ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**- జక్రాన్‌పల్లి, ఏప్రిల్ 14 : మండలంలోని అర్గుల్ సొసైటీ పరిధిలోని పుప్పాలపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ